



RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక



## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194



కర్నూలు సంపుటి : 04 సంచిక : 99

గురువారం 15-08-2024

పేజీలు :04 వెల:రూ. 2.00


## పంద్రాగస్ట్ వేడుకలకు ఎర్రకోట సిద్ధం

జాతీయ జెండా ఆవిష్కరించనున్న ప్రధాని మోడీ

6వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం

ఢిల్లీ విమానాశ్రయంలో తనిఖీలు ముమ్మరం



న్యూఢిల్లీ,ఆగస్ట్14: 78వ స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు ఢిల్లీలోని ఎర్రకోట ముస్తాబయ్యింది. ఈ వేడుకలకు దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం అందింది. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన వారిలో కొందరిని కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత బృందాలకు కూడా ఆహ్వానం పంపింది.ఎర్రకోట వేదికగా గురువారం జరగనున్న 78వ స్వాతంత్ర్య వేడుకలకు దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా ప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సుమారు 45 మంది 'లఖ్‌పతీ దీదీలు', 30 మంది 'డ్రోన్ దీదీల'ను కూడా ఆహ్వానించినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఇదిలావుంటే స్వాతంత్ర్య దినోత్సవం వేళ.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా దేశ రాజధాని దిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా విమానాశ్రయాల్లో తనిఖీలు తీవ్రమయ్యాయి. దీంతో దిల్లీ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అడ్వైజరీ జారీచేసిం ది. 'స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విమానాశ్రయంలో భద్రతతో పాటు సంబంధిత తనిఖీలు ఎక్కువగా ఉంటాయి. ఎలాంటి అవాంతరాలు లేకుండా అవసరమైన భద్రతా తనిఖీలు పూర్తి చేసేందుకు తగిన సమయం కేటాయించాలని ప్రయాణికులను కోరుతున్నాం' అని ఇండిగో పేర్కొంది. మరోవైపు ప్రయాణికులతో రద్దీగా ఉన్న ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫొటోలు, వీడియోలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఇక ఈ తనిఖీలతో ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. దీనిపై ముందుగా ఎలాంటి సమాచారం లేదని పోస్టులు పెడుతున్నారు. తాను కూడా ఈ రద్దీలో చిక్కుకు పోయినట్లు ఎడల్‌వీస్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా వెల్లడించారు. సిబ్బంది సహకారంతో సమయానికే విమానం ఎక్కినట్లు తెలిపారు. ప్రయాణికుల ఆందోళన వేళ.. దిల్లీ విమానాశ్రయం స్పందించింది.

## ఎపిలో సోలార్ పవర్‌కు ప్రాధాన్యం



ఎన్టీపిసిలో ఎపి ప్రభుత్వం ఒప్పందం

చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ

అమరావతి,ఆగస్ట్14 :ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ కార్యాలయాలపై 300 మెగావాట్ల సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎన్టీపీసీ- ఏపీ నెడ్ క్యాప్ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలపై సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు వీలుగా సంస్థల మధ్య ఒప్పందం చేసుకున్నాయి. 2025 నాటికి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ప్యానెల్స్ అమర్చాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సౌర విద్యుత్ ఉత్పత్తి చేయటంతో పాటు పొల్యూషన్ తగ్గింపు దిశగా 25 ఏళ్ల పాటు ఈ ఒప్పందం విద్యుత్ వ్యయాన్ని తగ్గిస్తుంది అన్నారు. 300 మెగావాట్ల విద్యుత్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు ద్వారా ఏటా రూ. 118.27 కోట్ల మేర విద్యుత్ ఆదా అవుతుంది.. 25 ఏళ్లలో రూ.2957 కోట్ల మేర ఆదా కానుంది.. దీంతో పాటు ఏడాదికి 3.41 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గుతుంది అని చెప్పుకొచ్చారు. 25 ఏళ్లలో 85. 25 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గించగలం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

## పింగళి రూపొందించిన మువ్వన్నెల జెండా ప్రతి ఇంటా ఎగరడం గర్వకారణం : చంద్రబాబు

అమరావతి : తెలుగువాడు పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరడం తెలుగు ప్రజలకు మరింత ప్రత్యేకం, గర్వకారణమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రేపు 78 స్వాతంత్ర్య దిన్సోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఎక్స్ వేదిక ద్వారా చంద్రబాబు స్పందించారు.మహోజ్వల చరిత్ర గల భారత దేశ సమగ్రత కాపాడడం అందరి కర్తవ్యం అని పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని వెల్లడించారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయమని అన్నారు.ప్రతి ఇళ్లు, ప్రతి కార్యాలయం పై త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని, జాతీయ జెండాను మీ సోషల్



మీడియా పేజీలలో ప్రొఫైల్ పిక్ గా పెట్టుకోవాలని సూచించారు. దీని వల్ల మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయి. స్ఫూర్తిని నింపుతాయని సీఎం అన్నారు.

## వల్లభనేని వంశీ కేసుపై విచారణ

20 వరకు చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు



అమరావతి,ఆగస్ట్14 : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై ఈనెల 20 వరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. దీనిపై కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది.కృష్ణా జిల్లా గన్నవరంలోని తెదేపా కార్యాలయంపై దాడి కేసు దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. పలువురిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడంతో పాటు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని 71వ నిందితుడిగా చేర్చి గన్నవరం కోర్టుకు రిమాండ్ రిపోర్టు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేస్తారనే ఊహాగానాలు సాగుతున్నాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వంశీ నియోజకవర్గానికే రాలేదు. గత నెల 7న విజయవాడలోని నివాసానికి వచ్చిన సమయంలో తెదేపా శ్రేణులు దాడులకు దిగాయి. పోలీసు, కేంద్రబలగాలు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దాయి. అప్పటి నుంచి వంశీ ఎక్కడున్నారనే సమాచారం లేదు.

## అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన

సాలూరు ,పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు తాసిల్దార్ కార్యాలయం లో మంత్రి సంధ్యారాణి అన్నా క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ ఈరోజు అన్న క్యాంటీన్ శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేదవాడి ఆకలి తీర్చే మహత్తర కార్యక్రమం అని, గత ప్రభుత్వంలో

అన్న క్యాంటీన్ లను ధ్వంసం చేశారన్నారు ధ్వంసం చేశారన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అన్నా క్యాంటీన్ లు స్వాతంత్ర దినోత్సవ రోజునే పేదవాడికి ఆకలి తీరుస్తాయి, కొన్ని కారణాల వలన స్థల సేకరణ అలస్యమైంది లేదంటే సాలూరులో కూడా రేపే అన్న క్యాంటీన్ ప్రారంభమయ్యేదని అన్నారు. అన్న క్యాంటీన్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి తీరుస్తామని అన్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించే కుట్ర

శాంతిభద్రతలు విఫలం అయ్యాయనేలా హత్యలు

హంతకులు ఎవరైనా వదిలి పెట్టబోం అన్న హోమంత్రి అనిత

ఘటనా స్థలిని పరిశీలించిన ఎస్పీ బిందు మాధవ్

అమరావతి,ఆగస్ట్14 : రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం అవుతుందని చూపించేందుకే రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. కర్నూలులో టీడీపీ నేత హత్య కేసులో నిందితులు ఎంతటి వారైన కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎస్పీతో రెండుసార్లు సమీక్షించానని.. అగంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో నాలుగు రాజకీయ హత్యలు జరిగితే అందులో ముగ్గురు టీడీపీ నాయకులు ప్రాణాలు కోల్పాయరని ఆవేదన వ్యక్తం చేశారు.. పెద్దల సభకు మచ్చ తెచ్చే విధంగా కొందరు ఎమ్మెల్సీలు ప్రవర్తన ఉంటుందని విమర్శించారు. డ్రైవర్ ను డోర్ డెలివరీ చేసిన వాళ్లు, ఫ్యామిలీ గొడవలతో రచ్చ చేసుకునేవాళ్లు ప్రజాప్రతినిధులు అంటే జనానికి ఎటువంటి సంకేతాలు ఇస్తున్నామో చెప్పాలి.. అటువంటి వ్యక్తులను సభకు పంపించిన పార్టీ ఆలోచన చేసుకోవాలి అంటూ హితవు పలికారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూర్ గ్రామంలో దారుణ హత్య జరిగింది.. హోసూరు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు హత్యకు గురయ్యారు. ఉదయం బహిర్భూమికి వెళ్లిన శ్రీనివాసులను దుండగులు ముందే పథకం ప్రకారం కళ్ళలో కారం కొట్టి వేట కొడవళ్లతో అత్యంత దారుణంగా నరికి చంపారు. ఈ ఘటనతో హోసూర గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. మాజీ సర్పంచ్ పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబుకి ప్రధాన అనుచరుడు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హోసూరు గ్రామంలో టీడీపీకి మంచి మెజార్టీ రావడం తర్వాత ఈ హత్య జరగడంతో రాజకీయంగా మరే ఇతర కారణాలతో హత్య జరిగి ఉంటుందా? అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. హత్య జరిగిన స్థలాన్ని ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, హత్య జరిగిన ప్రదేశం నుండి హత్య అయిన వ్యక్తి ఇంటి దగ్గరికి వెళ్లితిరిగి హత్య ప్రదేశానికి డాగ్ స్క్వాడ్ చేరుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు పత్తికొండ ఆసుపత్రికి తరలించారు. నిందితులను పట్టుకుంటామని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. హత్య కేసులో ఇప్పటికే ఆధారాలు సేకరించామని బిందు మాధవ్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆయన.. స్థానిక పోలీసులు సహా గ్రామస్థులతో మాట్లాడారు. శ్రీనివాసులు తలపై వెనుక నుంచి గొడ్డలితో నరికినట్లు గుర్తించా మన్నారు. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని .. నిందితుల కోసం వేట కొనసాగిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

## ఏపీలో సంచలనం..16 మంది ఐపీఎస్‌లకు మెమోలు జారీ



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో వెయిటింగ్‌లో ఉన్న 16 మంది ఐపీఎస్‌లకు (ఎఖా) మెమోలు జారీ చేయడం సంచలనం సృష్టిస్తుంది. ఏపీలో వెయిటింగ్ ఉన్న కొందరు. వెయిటింగ్‌లో ఉండి హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో లేని ఐపీఎస్‌లకు డీజీపీ ద్వారకా తిరుమలరావు బుధవారం మెమోలు జారీ చేశారు. వీరిలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోపణలు ఎదుర్కొన్న ఐపీఎస్‌లు పలువురు ఉన్నారు.పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్‌కుమార్ కాంతిరాణా టాటా, పరమేశ్వర్ రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, పాలరాజు, అమ్మిరెడ్డి, విజయరావు, జాషువా, కొల్లి రఘురామిరెడ్డి, రిషాంత్‌రెడ్డి, రఘువీరా రెడ్డి, కృష్ణకాంత్ పటేల్‌తో పాటు మరికొందరికి మెమోలు జారీ చేశారు. వీరంతా ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు డీజీపీ కార్యాలయంలోనే ఉండాలని, విధుల ముగిశాక హాజరు పట్టికలో సంతకం చేసి వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. రోజూ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని స్పష్టం చేశారు.

## చంద్రబాబులో భయం మొదలైంది.. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికకు దూరం : వైఎస్ జగన్

అమరావతి : వైసీసీ అధ్యక్షుడు , ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి విరుచుకుపడ్డారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే పోటీ నుంచి తప్పుకున్నారని విమర్శించారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా బుధవారం భీమిలి, యలమంచిలి నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీలు, ఎంపీటీసీ లు , కౌన్సిర్లలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆర్థిక సంక్షోభం, ఇతర కారణాలు చెబుతూ ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఐదేళ్లపాటు క్యాలెండర్ ప్రకారం పథకాలు అందించామని పేర్కొన్నారు. పథకాలను ప్రతి ఇంటికి చేరవేశామనిఅన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన ప్రజావ్యతిరేకత కనిపిస్తోందని వెల్లడించారు. పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఐక్యంగా ఉండడంతోనే



ఎమ్మెల్సీ ఎన్నిక నుంచి తప్పుకున్నారని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చాక వ్యవస్థలన్నీ కుప్పకూలిపోతున్నాయని మండి పడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ధైర్యంగా ఉండాలని, ప్రజలకు తోడుగా ఉంటే రాబోయే రోజుల్లో ఆదరిస్తారని అన్నారు

## ఉచిత ఇసుక పాలసీపై దుష్ప్రచారం

వైసిపి నేతల తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలి

టిడిపి నేతలతో బాబు వీడియో కాన్ఫరెన్స్

అమరావతి,ఆగస్ట్14 : ఆంధప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన నూతన ఇసుక విధానంపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా ఇసుక దోచుకున్నారని, మద్యం దుకాణాల ద్వారా వైసీపీ నేతలు అక్రమంగా సంపాదించారని సీఎం మండిపడ్డారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెనీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన ఉచిత ఇసుక విధానంపై వైసీపీ నేతలు బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల మాటలు నమ్మె?ద్దంటూ ఆయన ప్రజలకు సూచించారు. శాండ్ అవసరమైన వారు కూలీ, సీనరేజ్, రవాణా ఖర్చులు మాత్రమే చెల్లించి తెచ్చుకోవచ్చని తెలిపారు. త్వరలో అన్ని సచివాలయాల్లో ఆన్‌లైన్ ద్వారా ఇసుక బుక్ చేసుకునే సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఎపీలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన 60రోజుల పాలనలో ఆర్థిక ఇబ్బందులు, వాటి పరిష్కారంపై దృష్టి సారించామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

# సంపాదకీయం

గురువారం 15-08-2024

## భారత్ మిత్రదేశాలలో అలజడి......

భారత్ టార్గెట్‌గా చైనా పాకిస్తాన్‌తో కలిసి కొత్త ఎత్తుగడలు వేస్తోంది. అభివృద్ధిలో దూసుకుపోతున్న భారత్‌లో అల్లర్లు, అశాంతి సృష్టించడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. కోవిడ్ సమయంలో చైనా యాప్‌లపై భారత్ నిషేధం విధించింది. ఇక చైనా లోన్ యాప్‌లను బ్యాన్ చేసింది. ఈ క్రమంలో చైనాకు తీవ్ర ఆర్థిక నష్టం కలిగింది. దీంతో భారత భూభాగాలను ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తోంది. సరిహద్దులను మారుస్తూ మ్యాప్‌లు విడుదల చేస్తోంది. ఈ క్రమంలోనే కోవిడ్ సమంలో గాల్వన్‌లోకి చొచ్చుకొచ్చేందుకు చైనా సైన్యం యత్నించింది. దీనిని భారత సైన్యం దీటుగా తిప్పి కొట్టింది. అప్పటి నుంచి చైనాకు కంటిమీద కునుకు ఉండడం లేదు. భారత్‌ను ఎలాగైనా దెబ్బతీయాలని దొడ్డి దారిని ఎంచుకుంది. ఇందుకోసం భారత మిత్ర దేశాలను దూరం చేసే కుట్ర పన్నుతోంది. ఇందుకు పాకిస్తాన్ సహాయం తీసుకుంటోంది. అందులో భాగమే ప్రస్తుతం బంగ్లాదేశ్ అల్లరు. బంగ్లాలోని షేక్‌హసీనా ప్రభుత్వం భారత్‌తో మంచి స్నేహబంధం కొనసాగిస్తోంది. దీంతో దీనిని దెబ్బతీయడానికే చైనా పాకిస్తాన్ సహాయంతో కుట్ర పన్నింది. ఈ క్రమంలోనే రిజర్వేషన్ల అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంది. సోషల్ మీడియాలో ఈ రిజర్వేషన్లకు సంబంధించిన గొడవను వైరల్ చేస్తూ బంగ్లాదేశ్ యువతను రెచ్చగొట్టింది. ఈ క్రమంలోనే మూడు నెలలుగా జరుగుతున్న అల్లర్లు.. చివరకు ప్రధాని షేక్ హసీనాను గద్దె దించే వరకు వచ్చాయి. భయంతో ఆమె దేశం విడిచి పారిపోయేలా చేశాయి. రిజర్వేషన్ల అంశమే అల్లర్లకు కారణమైతే.. షేక్ హసీనా రాజీనామా తర్వాత అవి సద్దుమణగాలి. కానీ, ఇప్పటికీ అల్లర్లు కొనసాగుతున్నాయి. ఇప్పటికే వెయ్యి మంది వరకు మరణించారు. ప్రస్తుతం మైనారిటీలు, హిందువులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో ఆలయాలను ధ్వంసం చేశారు. హిందువులను చంపుతున్నారు. పరిస్థితి చూస్తుంటే ఈ అల్లర్ల ఉద్దేశం రిజర్వేషన్లు కాదని, దేశంలో అలజడి సృష్టిండచమే అని తెలుస్తోంది. తద్వారా భారత్‌లో అలజడి సృష్టించడమే అని తెలుస్తోంది అందుకే షేక్ హసీనా రాజీనామా చేసినా.. అల్లర్లు ఆగడం లేదు. భారత్‌తో బంగాదేశ్‌కు ఉన్న వ్యాపార సంబంధాలను దెబ్బతీయడం, భారత వ్యతిరేక ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా చైనా పాకిస్తాన్‌తో కలిసి కుట్ర చేసిందని తెలుస్తోంది. బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ల వివాదం నేపథ్యంలో.. నెలకొన్న అల్లర్ల వల్ల తన ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఆమె ఆర్మీ హెలికాప్టర్లో భారత్ చేరుకున్నారు. ఇంగ్లాండ్ దేశానికి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తనను తాను రాజకీయ శరణార్థిగా ఆమె ప్రకటించుకున్నారు. అయితే ఇంగ్లాండ్ నుంచి ఎటువంటి ప్రకటన రాకపోవడంతో ప్రస్తుతం ఆమె భారత్ లోనే తల దాచుకుంటున్నారు. షేక్ హసీనా రాజీనామా తర్వాత కూడా ఆ దేశంలో అల్లర్లు తగ్గుముఖం పట్టలేదు. పైగా ఆ దేశానికి చెందిన సుప్రీంకోర్టు జడ్జి, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ కూడా తమ పదవులకు రాజీనామాలు చేశారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ లో మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ప్రధానమంత్రి పదవికి రాజీనామా తర్వాత షేక్ హసీనా తొలిసారిగా నోరు విప్పారు. ఒక ఆంగ్ల పత్రికతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సంచలన ఆరోపణలు చేశారు. '' నా దేశంలో నేను శవాల వేడుకను చూడాలని అనుకోలేదు. విద్యార్థుల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టి కొంతమంది అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని భావించారు. దానికి నేను ఏమాత్రం అంగీకరించలేదు. అలాంటివి తట్టుకోలేక ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశాను. ఒకవేళ నేను సెయింట్ మార్టిన్ ద్వీపంలో అధికారాన్ని గనక అప్పగించి.. అమెరికాకు బంగాళాఖాతంలో స్థానం ఇస్తే.. కచ్చితంగా ప్రధానమంత్రి పదవిలో ఉండేదాన్ని. ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ నేను ధైర్యంగానే ఉన్నాను. బంగ్లాదేశ్ ప్రజల శ్రేయస్సు కోసం పని చేశాను. ఇప్పటికైనా ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అతివాదుల మాయలో పడకండి'' అని షేక్ హసీనా ప్రకటించారు. బంగ్లాదేశ్లో నెలకొన్న అల్లర్ల వల్ల చాలామంది నాయకులు చనిపోయారు.. అవామీ లీగ్ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. ఆందోళనకారులు ధ్వంసం చేయడం వల్ల బంగ్లాదేశ్ ఓ సంక్షుభిత దేశంగా మారిపోయింది. అయితే త్వరలోనే షేక్ హసీనా బంగ్లాదేశ్ తిరిగి వెళ్తానని ప్రచారం జరుగుతోంది. దేవిశాన్ని ఆమె ఓ ఆంగ్ల పత్రికకు పంపిన సందేశంలో పేర్కొన్నారు. అవామీ లీగ్ ధైర్యంగా నిలబడుతుందని ఆమె వెల్లడించారు. బంగ్లాదేశ్ సంక్షేమం కోసం తాను భగవంతుడికి ప్రార్ధనలు చేస్తున్నానని షేక్ హసీనా ఆ సందేశంలో వెల్లడించారు. ఆగస్టు ఐదు నుంచి బంగ్లాదేశ్లో అల్లర్లు తారాస్థాయిలో జరుగుతున్నాయి. బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా గత వారమే రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆమె భారత్ లో ఉంటున్నారు. ఇంగ్లాండ్ లో ఆశ్రయం పొందడానికి ఆమె దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పుడు మాత్రమే కాదు గత ఏడాది మే నెలలో కూడా హసీనా సంచలన ప్రకటన చేశారు. "మనదేశంలో ఎన్నికలు సాఫీగా జరగాలంటే ఒక దేశానికి బంగాళాఖాతంలో స్థావరం కల్పించాలి. కానీ అది అంత సులభంగా జరగదని" హసీనా పేర్కొన్నారు. అప్పట్లో హసీనా చేసిన ప్రకటన సంచలనంగా మారింది. సరిగా ఏడాది గడవగానే నాడు ఆమె అన్న మాటలు నేడు పునరావృతమయ్యాయి. ఆమె తన పదవిని కూడా కోల్పోయారు. ఇక బంగ్లాదేశ్‌కు తర్వాత ఆర్థికసాయం, రుణాలు ఇచ్చి అక్కడ పాగా వేయాలన్నదే చైనా కుట్రగా తెలుస్తోంది. చైనా గతంలో మయన్మార్, శ్రీలంక, మాల్దీవుల్లోనూ ఇదే ఎత్తగడ వేసి సక్సెస్ అయింది. మయన్మార్‌లో ఆంగ్‌సాంగ్‌సూకీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూల్చింది. సైనిక ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించింది. ఇక శ్రీలంకకు కూడా భారీగా రుణాలు ఇచ్చింది. అవి తీర్చలేని పరిస్థితిలో శ్రీలంకలో అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఆ దేశంపై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇక మాల్దీవులు కూడా ఇప్పటికే చైనా చేతుల్లోకి వెళ్లింది.

# సీన్... రివర్స్...

### వైసీపీ నేతల పరుగో.. పరుగు

విజయవాడ, ఆగస్టు 14 వైసీపీ అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు ఒక రేంజ్‌లో చెలరేగిపోయారు. వయస్సు, రాజకీయ అనుభవాన్ని కూడా గౌరవించకుండా చంద్రబాబుపై ఏకవచనంతో బూతుల దండకాలు వల్లించారు. ఎప్పటికీ అధికారం తమదే అన్న ధీమాతో ఎక్కడ పడితే అక్కడ టీడీపీ పార్టీ ఆఫీసులను ధ్వంసం చేశారు. కట్ చేస్తే.. ఇప్పుడు అందరి ముఖచిత్రాలు మారిపోయాయి. సీనియర్ నేతలే చెట్టుకొకరు పుట్టకొకరుగా చెదిరి పోతున్నారు. బూతు మంత్రులుగా ఫోకస్ అయిన నేతలు అడ్రస్ లేకుండా పోయారు. ఆ క్రమంలోనే.. టీడీపీ చట్టపరంగా యాక్షన్ ప్లాన్ స్టార్ట్ చేయడంతో వారెవరికీ నిద్ర కూడా పట్టడం లేదట. అప్పులు చేసి నవరత్నాలు పంచిన జగన్.. ఎంతమందికి లబ్ది చేకూరుస్తున్నామో అంతర్గత సమావేశాల్లో నేతలకు వివరించేవారంట. ఆ ఓట్లు పడితే చాలు మరో 30 ఏళ్లు అధికారంలోకి ఉండేది మనమే అని నమ్మకంగా లెక్కలు చూపించేవారనే కొందరు నేతలు అప్పట్లో చెప్పుకునేవారు. డబ్బులిస్తే ఏదైనా సాధ్యమేననే నమ్మకంతో వైసీపీ అధినేత ఆనాడు అభివృద్ధిను అసలు పట్టించుకోలేదనే వాదనలూ ఉన్నాయి. నాటి సీఎం మాటెలా ఉన్నా.. వైసీపీ లీడర్లు మాత్రం.. ఐదేళ్లలో చేసిన ఓవరాక్షన్ అంతా ఇంతా కాదు. వారు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లు ఇష్టానుసారం వ్యవహరించారు. టీడీపీ కార్యకర్తలు మొదలుకుని నేతలపై దాడులు.. ఆఖరికి పార్టీ ఆఫీసులను కూడా ధ్వంసం చేశారు. సీన్ కట్ చేస్తే.. ఐదేళ్లలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో నాడు అంతలా చెలరేగిన నేతలు జనానికి ముఖం చూపించలేని పరిస్థితి ఏర్పడింది. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ పెట్టిన అక్రమ కేసులపై ఏపీ సర్కార్ ఇప్పుడు ఫుల్ ఫోకస్ పెట్టింది. ఏ ఒక్క ఘటననూ వదలకుండా పాత విషయాలన్నీ బయటికి తీసి మరీ.. యాక్షన్ ప్లాన్ స్టార్ట్ చేసింది. ఇప్పటికే టీడీపీ ప్రధాన కార్యాలయం, గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై జరిగిన దాడికి సంబంధించి వరుస అరెస్టులు జరుగుతున్నాయి. ఆ దాడుల్లో ప్రధాన పాత్ర పోషించిన వల్లభనేని వంశీ, దేవినేని అవినాష్, జోగు రమేష్ వంటి వారు ముందస్తు బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయిస్తూ.. ఎవరికీ కనపడకుండా దాక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడు కృష్ణా జిల్లా గుడివాడ టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంపై తెలుగు తమ్ముళ్లు ఫోకస్ పెట్టడంతో.. గుడివాడ వైసీపీ నేతలకు ఉచ్చు బిగుస్తోంది. మాజీ మంత్రి కొడాలి నాని టార్గెట్‌గా ఏపీ పోలీసులు చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ హయాంలో టీడీపీ నేతలు, పార్టీ కార్యాలయాలపై వైసీపీ నేతలు దాడుల, పెట్టిన కేసుల తాలూకా ఒక్కొక్కటిగా బయటికి తీస్తున్నాయి టీడీపీ శ్రేణులు. ఈ క్రమంలోనే గుడివాడ టీడీపీ ఆఫీసుపై దాడికి సంబంధించిన వ్యవహారాన్ని వెలికితీశారు. గత ప్రభుత్వం అధికారంలోకి ఉండగా కొడాలి నాని, గుడివాడ గడ్డం బ్యాచ్‌గా ఫోకస్ అయిన ఆయన అనుచరులు, స్థానిక నేతలు.. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావును ఎంతగానో ఇబ్బంది పెట్టారనే వాదనలు ఉన్నాయి. ఓడలు బళ్లు.. బళ్లు.. ఓడలు అవుతాయనే విధంగా సీన్ మారటంతో ఏం చేయాలో తెలియని స్థితిలో వైసీపీ నేతలు ఉన్నారట. ముఖ్యంగా.. వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొనకూడదని రావి వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి మరీ వైసీపీ నేతలు బెదిరించారట. ఆఖరికి టీడీపీ కార్యాలయంలో ఉన్న రావి.. ఇతర టీడీపీ నేతలపై.. కత్తులు, కర్రలు, ఇనుప రాడ్లు, పెట్రోల్ ప్యాకెట్లతో వైసీపీ నేతలు, కార్యకర్తలు దాడికి తెగబడినట్లు వార్తలు కూడా వచ్చాయి. అంత జరుగుతున్నా.. అప్పటి గుడివాడ సీఐ గోవిందరాజులు వైసీపీ కార్యకర్తలా వ్యవహరించి పూర్తిగా వైసీపీ నేతలకే కొమ్ముకాశారనే ఆరోపణలు వచ్చాయి. తమ ప్రభుత్వం వస్తే.. తప్పు చేసిన వారిని ఎవరినీ వదలబోమని చెప్పుకుంటూ వచ్చిన టీడీపీ.. అదే క్రమంగా చట్టపరమైన చర్యలు తీసుకోవటంతో వైసీపీ నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పుడు ఆ దాడులకు సంబంధించిన వీడియో ఫుటేజ్‌లని టీడీపీ నేతలు బయటకు తీశారు. దాడి తాలుకూ వీడియో ఫుటేజ్ ఆధారంగా గుడివాడ నాని ప్రధాన అనుచరులు మెరుగుమాల కాళీ, నీరుడు ప్రసాద్‌లతో పాటు మరో ఇరవై మందిపై కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు.. కే కన్వెన్షన్‌లో జరిగిన క్యాసినో వ్యవహారంపై టీడీపీ నిజనిర్ధారణ కమిటీపై జరిగిన దాడులపైనా పోలీసులు తాజాగా విచారణ చేపట్టారు. గుడివాడ నాని బ్యాచ్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని టీడీపీ నేతలపైనే పోలీసులు కేసులు పెట్టించింది. ఇప్పుడు ఈ ఘటనలో వైసీపీ సీనియర్ నేత దుక్కిపాటి భూషణ్, కొడాలి నాని అనుచరులపై కేసులు నమోదు చేయడానికి పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. మొత్తానికి చూస్తే.. కొడాలి నాని టార్గెట్‌గా చర్యలకు ఏపీ పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే నానిపై పలు కేసులు నమోదై అయి ఉన్నాయి? తాజా కేసులతో కొడాలి నాని ఊచలు లెక్కపెట్టడం ఖాయమనే వార్తలు వినిపిస్తున్నాయి.

# వర్మ దారెటు...

కాకినాడ, ఆగస్టు 13 మ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పిఠాపురం పేరు పెద్దగా ప్రాచుర్యం పొందలేదు. గత ఎన్నికల్లో అక్కడ నుంచి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పోటీ చేస్తానని ప్రకటించటంతో ఒక్కసారిగా తెలుగురాష్ట్రాల్లో సంచలనంగా మారింది. పిఠాపురంలో టీడీపీ హవా సాగుతున్న సమయంలో అక్కడ నుంచి పోటీకి వర్మ సిద్ధపడ్డారు. స్వయంగా జనసేన అధినేత కోరటంతో మిత్రపక్షంలో భాగంగా ఆ సీటును జనసేనకు కేటాయించారు. తొలుత దీనికి వర్మ నిరాకరించినా.. టీడీపీ అధిష్టానం బుజ్జగింపుతో ఆయన ఒప్పుకున్నారు. పోటీ నుంచి తాను తప్పుకుని పవన్‌కల్యాణ్‌కు అవకాశం ఇచ్చారు. అంతే కాదు.. పవన్ విజయంలో వర్మ కీలకపాత్ర పోషించారంటే అతిశయోక్తి కాదు. పవన్‌ను పిఠాపురంలో ఓడించేందుకు వైసీపీ సర్వశక్తులూ ఒడ్డినా.. ఆ ప్రభావం లేకుండా చేసి అటు జనసైనికులు.. ఇటు టీడీపీ శ్రేణులు కలసి పవన్ కల్యాణ్ విజయంలో కీలకంగా మారారు. పిఠాపురంలో విజయం తర్వాత పవన్.. డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసి.. కీలకశాఖలు తీసుకున్నారు. ఇక్కడ వరకూ అంతా బాగానే ఉంది. అయితే.. కొత్త సమస్య వచ్చి పడిందని వర్మ అనుచరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయట. జగన్‌కు పులివెందుల, చంద్రబాబుకు కుప్పం, పవన్ కళ్యాణ్‌కు పిఠాపురం ఫిక్స్ అని సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో పవన్ కోసం సీటు త్యాగం చేసిన టీడీపీ నేత వర్మ పరిస్థితి ఏంటి అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఒకవేళ పవన్‌కల్యాణ్? ఇక్కడే పాగా వేస్తే.. తమ నేత పరిస్థితి ఏంటని వర్మ అభిమానులు చర్చించుకుంటున్నారనే టాక్ బలంగా వినిపిస్తోంది. 2009లో టీడీపీ అభ్యర్థిగా పిఠాపురం నుంచి పోటీ చేసిన వర్మ ఓటమి చెందారు. 2014లో తెలుగుదేశం నుంచి సీటు దక్కకపోవటంతో అధిష్టానంతో విభేదించి ఇండిపెండెంట్ అభ్యర్థిగా భారీ విజయం సాధించారు. అనంతరం టీడీపీలో తిరిగి చేరారు. 2019లో టీడీపీ అభ్యర్థిగా తిరిగి పిఠాపురం బరిలో నిలిచినా.. ఫ్యాన్ సునామీ ధాటికి తట్టుకోలేక ఓడిపోయారు. గత ఎన్నికల్లో గెలిచి తీరాలని జనంలోకి వెళ్లి పార్టీని బలోపేతం చేసి.. టిక్కెట్ దక్కించుకునే వరకూ వెళ్లారు. ఎప్పుడైతే పవన్ కల్యాణ్.. పిఠాపురం సీటు కోరుకున్నారో.. అక్కడ నుంచి వర్మకు కష్టకాలం మొదలైందని టీడీపీ నేతలే గుసగుసలాడుకుంటున్నారట. మరోవైపు.. తాను నియోజకవర్గం మారతానంటూ వస్తున్న వార్తలపై వర్మ స్పందిస్తూనే ఉన్నారు. తాను ఇక్కడే పుట్టి పెరిగానని.. పిఠాపురంలో ఎంతమంది నాయకులు వచ్చిన తన ప్రాబల్యం తగ్గదని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ వర్మను వేరే నియోజకవర్గానికి పంపిస్తే.. కార్యకర్తలు ఒప్పుకుంటారా అనే ప్రశ్న నెలకొంది. పిఠాపురం కూటమి అభ్యర్థిగా పవన్ కళ్యాణ్‌ను ప్రకటించినప్పుడే వర్మ వర్గీయులతో పాటు టీడీపీ కార్యకర్తలూ ఆందోళనకు చేపట్టారు. ఇలాంటి పరిస్థితుల మధ్య పవన్.. పిఠాపురాన్ని సొంత నియోజకవర్గంగా మార్చుకోవడం సాధ్యమేనా అనేది ఉత్కంఠగా మారింది. వర్మకు నామినేటెడ్ పదవి ఇచ్చి.. మరొక నియోజకవర్గానికి ఇన్‌ఛార్జ్‌గా చేస్తారంటూ ప్రచారనే ప్రచారం కూడా సాగుతోంది. పవన్ కళ్యాణ్ మాత్రం నియోజవర్గంపై పూర్తిస్థాయి దృష్టి సారిస్తున్నారని విషయం క్లియర్ గా అర్థమవుతుంది. స్థానిక సమస్యలపై సమగ్రంగా నివేదికలు తెప్పించుకుని పరిష్కారాలు చూపేందుకు జనసేనాని ప్రయత్నాలు చేస్తున్నారు.

డిప్యూటీ సీఎంగా.. మంత్రిగా బిజీబిజీగా గడుపుతున్నా నియోజకవర్గంలో ఎలాంటి ఇబ్బంది కలిగినా వెంటనే స్పందిస్తున్నారు. మాటల కాకుండా డిప్యూటీ సీఎం చేతలలో నియోజకవర్గంలో తనదైన మార్క్ వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. మరోవైపు? కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచీ వర్మ కూడా.. తన పని తాను చేసుకుంటూ ముందుకెళ్లి పోతున్నారు. పెన్షన్ పెంపు కార్యక్రమం నుంచి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పనిలోనూ పాల్గొంటూ జనాలకు దగ్గరవుతున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఏ నియోజకవర్గం నుంచి ఎవరు పోటీలో ఉంటారనేది చివరి క్షణం వరకు ఎవరికి తెలియదు. ఈ నేపథ్యంలో వర్మ భవితవ్యంపై ఆయన అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. పిఠాపురాన్ని పవన్ కళ్యాణ్,, సొంత నియోజకవర్గంగా మార్చుకుంటే .. తన నేత భవిష్యత్తు ఏంటనే అంశంపై వర్మ అభిమానులు చర్చించుకుంటున్నారనే విషయం సోషల్ మీడియాలో వినిపిస్తోంది. అసలు నియోజకవర్గాన్ని వదిలి.. వేరే చోటకు వెళ్లేందుకు వర్మ సుముఖంగా ఉన్నారా లేదా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

# జోగి రమేష్ కొడుకు ఏమన్నా స్వాతంత్ర్య సమరయోధుడా

విజయవాడ,మాజీ మంత్రి జోగి రమేష్ కొడుకు ఏమన్నా స్వాతంత్ర సమర యోధుడా అని టీడీపీ కార్యదర్శి బుద్దా వెంకన్న ప్రశ్నించారు. అగ్రిగోల్డ్ ఆస్తులను అక్రమంగా కొనుగోలు చేశారు. అందుకే అరెస్టు చేసారు. సిఐడి జప్తు చేసిన ఆస్తులు కొనకూడదు. అక్రమంగా కొన్నారు కనుకే అరెస్టు చేశారని అన్నారు. అరెస్టుపై జోగి రమేష్ స్పందిస్తూ వెనుకబడిన వర్గానికి చెందిన నాయకుడిపై కక్ష సాధింపు అని మాట్లాడుతున్నారు. గతంలో చంద్రబాబు ఇంటిపై దాడికి వచ్చి దౌర్జన్యం చేసినందుకు నీకు మంత్రి పదవి వచ్చింది. జోగి రమేష్ కొడుకు అమెరికా వెళ్లి ఎంఎస్ చదివాడు. ఎంఎస్ అంటే సిఐడి జప్తు చేసిన ఆస్తులు కొనడమా. గౌడ కులస్తుడిని అని చెబుతున్నావు ,ఎంత మంది గౌడ విద్యార్థులను ఎంఎచస్ చదివించావ్? చంద్రబాబు కక్ష సాధించే స్థాయి వ్యక్తివి నువ్ కాదు. అవినీతి చేస్తే చూస్తూ ఊరుకోవాలా? అరెస్టు చేయకుండా వదిలేయాలా? అవినీతి కేసు లో ఉంటే కులాన్ని అడ్డు పెట్టుకోవడం సిగ్గు చేటు. నేను బీసీ వ్యక్తిగా అడుగుతున్న ,జప్తు ఆస్తులు కొనొచ్చా? ఈడి,సిఐడి జప్తు చేసిన ఆస్తులు కొనొచ్చు అని మీ నాయకుడు జగన్ తో చెప్పించు. చంద్రబాబు ఇంటిపై దాడికి వచ్చావనే నీకు మంత్రి పదవి దక్కింది. జగన్ మిమ్మల్ని భస్మాసురుల్ల తయారు చేశాడు. మీ పాపలు పండాయి కనుకనే మీ ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసారని అన్నారు. మీ ఆస్తులు కోసం బలహీన వర్గాలకు అన్యాయం జరిగింది అని మాట్లాడుతున్నారు. జప్తు ఆస్తులు బలహీన వర్గాలు కొంటారా? కోనొచ్చు అని మీ నాయకుడితో చెప్పించు . పెడన లో నువ్వు చేసిన అవినీతికి నిన్ను అక్కడి నుంచి పెనమలూరు వచ్చావు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో తెదేపా అభ్యర్థి నీపై గెలిచారని అన్నారు. బీసీ పిల్లవాడిని పెట్రోల్ పోసి చంపేస్తే అప్పుడు నీకు కులం గుర్తు రాలేదా, కనీసం ఖండించావా. తెదేపా బలహీన వర్గాల నాయకులు ఎంతో మంది వారి కులాలకు గౌరవం తెచ్చారు. నువ్వు కులం గౌరవం తీస్తున్నావు. తప్పులు చేసి కులాన్ని అడ్డుపెట్టుకోవడం సరి కాదు. చంద్రబాబుకు నీ గురించి ఆలోచించే సమయం లేదు. రాష్ట్రంలో జగన్ చేసిన విద్వంసం ,నుంచి రాష్ట్రాన్ని ఎలా బాగు చేయాలా అని చంద్రబాబు ఆలోచిస్తున్నారని అన్నారు.

# ఆంధ్రయూనివర్శిటీ...అదరహో...

విశాఖపట్టణం, ఆగస్టు 14 ఏపీలోని పలు యూనివర్సిటీలు జాతీయ స్థాయిలో సత్తా చాటాయి. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో గణనీయమైన పురోగతిని సాధించాయి. అత్యుత్తమ ప్రమాణాలు సాధించే సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఏటా నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకులు కేటాయిస్తుంది. 2024 సంవత్సరానికి గాను రాష్ట్రంలోని 31 ఉన్నత విద్యాసంస్థలు ఉత్తమ ర్యాంకులను సాధించాయి. గతేదాది 25 సంస్థలకు ర్యాంకులు దక్కితే.. ఈ సంవత్సరం ఆ సంఖ్య 31కి పెరగడం విశేషం. ఓవరాల్ ర్యాంకింగులో ఈ ఏడాది మూడు సంస్థలు చోటు దక్కించుకున్నాయి. ఐదు కేటగిరీల్లో ఏయూకు ర్యాంకులు సాధించింది. ఓవరాల్ గా 41వ ర్యాంకుతో పాటు స్టేట్ పబ్లిక్ వర్సిటీల విభాగంలో 7వ స్థానం దక్కించుకుంది. ఎస్వీ యూనివర్సిటీ, ఐఐటీ తిరుపతి, ఐఐఎం విశాఖ, ఎన్జీ రంగా అగ్రి వర్సిటీలు ఉత్తమ ప్రదర్శన కనబరిచాయి. కేఎల్, విజ్ఞాన్, క్రియా, గీతం తదితర సంస్థలకూ గతం కన్నా స్కోరు మెరుగుపడింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులిస్తోంది. మొత్తం పది అంశాల ప్రాతిపదికగా ఆయా విభాగాల్లో గరిష్టంగా 100 సంస్థలకు ప్రమాణాలు అనుసరించి ర్యాంకులకు ఎంపిక చేసింది. దీంతోపాటు అన్ని విభాగాల్లో స్వయం సమృద్ధి సాధించిన సంస్థలకు ఓవరాల్ కేటగిరీలో ర్యాంకులు కేటాయించింది. .

కేఎల్‌యూ(ఐఒజ) 55.47 స్కోరుతో 40వ ర్యాంకు, ఆంధ్ర వర్సిటీ(ంజ) 54.97 స్కోరుతో 41వ ర్యాంకు, 47.43 స్కోరుతో ఏఎన్‌యూ(ంఔజ)కి 97వ ర్యాంకు దక్కించుకున్నాయి. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ(ాంజ)కి 87వ ర్యాంకు దక్కింది.

యూనివర్సిటీల విభాగంలో కేఎల్‌యూ, ఆంధ్ర యూనివర్సిటీ, ఏఎన్‌యూ, విజ్ఞాన్, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలు ర్యాంకులు పొందాయి.

ఇంజనీరింగ్ కాలేజీ విభాగంలోనూ కేఎల్‌యూ, ఐఐటీ తిరుపతి, ఏఎన్‌యూ, విజ్ఞాన్ వర్సిటీలకు ర్యాంకులు దక్కాయి. మేనేజ్‌మెంట్ విభాగంలో ఐఐఎం?విశాఖపట్నం, కేఎల్‌యూ, క్రియా వర్సిటీ?శ్రీసిటీ సంస్థలు ర్యాంకులను కైవసం చేసుకున్నాయి.

ఫార్మసీ విభాగంలో గతేడాది తొమ్మిది సంస్థలకు ర్యాంకులు దక్కగా ఈ ఏడాది ఆరు సంస్థలు మాత్రమే దక్కించుకున్నాయి. ఈ విభాగంలో ఎస్వీ వర్శిటీకి 60వ ర్యాంకు దక్కింది. ఆంధ్రా యూనివర్సిటీ 34వ ర్యాంకు సాధించింది.

ఈ ఏడాది కొత్తగా బీఆర్ అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా, గీతం, దామోదర సంజీవయ్య జాతీయ లా వర్సిటీలకి జాతీయ ర్యాంకులొచ్చాయి.

ఆర్కిటెక్చర్?ప్లానింగ్ విభాగంలో స్పా విజయవాడ, గీతం సంస్థలకు.., అగ్రికల్చర్ విభాగంలో ఎన్జీరంగా, శ్రీ వేంకటేశ్వర (ఎస్వీ) వెటర్నరీ వర్సిటీలు ర్యాంకులు పొందాయి. ఎస్వీ వెటర్నరీ వర్సిటీ 33వ ర్యాంకు సాధించింది. ఆంధ్ర యూనివర్సిటీకి ఐదు విభాగాల్లో ఉత్తమ ర్యాంకులు

ఓవరాల్ విభాగంలో 41వ స్థానం, కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది కొత్తగా చేర్చిన స్టేట్ పబ్లిక్ వర్సిటీల్లో విభాగంలోనూ జాతీయ స్థాయిలో 65.96 స్కోరుతో 7వ ర్యాంకు పొందింది.

వర్సిటీల కేటగిరీలో 43వ ర్యాంకు, ఇంజనీరింగ్ కేటగిరీలో 90వ ర్యాంకు, ఫార్మసీ విభాగంలో 34వ ర్యాంకులు సాధించింది.

× ఏయూ న్యాయ కళాశాల 16వ ర్యాంకును సొంతం చేసుకుంది.

ఇక స్టేట్ పబ్లిక్ వర్సిటీ విభాగంలో ఏయూతో పాటు ఏఎన్‌యూకు 20వ ర్యాంకు, శ్రీవెంకటేశ్వర వర్సిటీకి 39వ ర్యాంకులతో సత్తా చాటడం విశేషం. 51?100 మధ్య ర్యాంకుల్లో ఆచార్య ఎన్జీరంగా, జేఎన్‌టీయూ?అనంతపురం, శ్రీపద్మావతి వర్సిటీ, యోగి వేమన వర్సిటీలు నిలిచాయి.

# వైసీపీకి కొత్త సోషల్ మీడియా ఇంచార్జ్

విజయవాడ, ఆగస్టు 14, వైసీపీకి కొత్త సోషల్ మీడియా ఇంచార్జ్ ఎంపికయ్యారా? ఆ పదవి నుంచి సజ్జల భార్గవ్ రెడ్డిని తొలగించారా? కొత్తగా అశోక్ రెడ్డి అనే వ్యక్తిని నియమించారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసీపీలో సోషల్ మీడియా ఇన్ఛార్జ్ పదవి పవర్ ఫుల్. ఒక విధంగా చెప్పాలంటే పార్టీ అధినేత తర్వాత అంతటి ప్రాధాన్యం ఉన్న పోస్ట్. గతంలో సోషల్ మీడియా వ్యవహారాలను పార్టీ కీలక నేత విజయసాయిరెడ్డి చూసేవారు. కానీ అనూహ్యంగా సజ్జల భార్గవ్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. అప్పట్లో సకల శాఖామంత్రిగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవ్ రెడ్డి. సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ గా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డిని పార్టీ కార్యాలయ బాధ్యతలను అప్పగించారు జగన్. కానీ క్రమేపి తన ప్రస్థానాన్ని,ప్రాధాన్యతను పెంచుకుంటూ ముందుకు సాగారు సజ్జల. దీంతో పార్టీలోనూ,ప్రభుత్వంలోనూ సజ్జల ప్రాధాన్యత పెరిగింది. అప్పటివరకు విజయ సాయి రెడ్డి వద్ద ఉన్న చాలా పదవులుసజ్జల రామకృష్ణారెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియా ఇన్ఛార్జి పదవిని సైతం తన కుమారుడు భార్గవరెడ్డికి అప్పగించుకున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సజ్జల తండ్రి కొడుకులకు విపరీతమైన ప్రాధాన్యమిచ్చారు జగన్. కానీ ఈ ఎన్నికల్లో ఓడిపోయేసరికి సజ్జలతో పాటు ఆయన కుమారుడు భార్గవ రెడ్డి సైలెంట్ అయ్యారు. కేసులకు భయపడి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని ప్రచారం సాగుతోంది. తనను సోషల్ మీడియా ఇన్ఛార్జిగా నియమించారంటూ అశోక్ రెడ్డి అనే వ్యక్తి ప్రచారం చేసుకోవడం ప్రారంభించారు. ఈయన అమెరికాలో ఉండేవారు. వైసిపి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. అందుకే సీఎం జగన్ ఆయనకు బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. అయితే అమెరికా నుంచి రిమోట్ చేస్తారా? రాష్ట్రానికి వచ్చి సోషల్ మీడియా వింగ్ ను నడుపుతారా? అన్నది తెలియాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సజ్జల భార్గవ్ రెడ్డి సైలెంట్ అయ్యారు. ఆయన అరెస్టు తప్పదని ప్రచారం సాగింది. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు టిడిపి తో పాటు రాజకీయ ప్రత్యర్థులపై వైసీపీ సోషల్ మీడియా ఇబ్బందికర పోస్టులు పెట్టింది. రకరకాలుగా వేధించింది. అందుకే సోషల్ మీడియా పై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. అప్పటినుంచి సజ్జల భార్గవ్ రెడ్డి జాడలేకుండా పోయింది. ఆయన విదేశాలకు వెళ్లిపోయినట్లు ప్రచారం సాగింది. అయితే తాజాగా అశోక్ రెడ్డి నియామకంతో సజ్జల భార్గవరెడ్డికి గుడ్ బై చెప్పినట్టే. అశోక్ రెడ్డి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండేవారు. అమెరికాలో ఉండడంతో సోషల్ మీడియాను ఆయనకు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చాలామంది సోషల్ మీడియాను విదేశాల్లో ఉండి ఆపరేట్ చేస్తున్నారు. ఈ క్రమంలో అశోక్ రెడ్డికి ఈ బాధ్యతలు కట్టబెడుతూ జగన్ నిర్ణయం తీసుకోవడం విశేషం. అయితే సోషల్ మీడియా ఇన్ఛార్జ నియామకం పై మాత్రం ఇంతవరకు అధికారిక ప్రకటనరాలేదు.

## వరలక్ష్మీవ్రతం ఆచరణ..సకల సంపదల హేతువు



తిరుమల,ఆగస్ట్14: భారతీయ సంప్రదాయంలో వరలక్ష్మీ వ్రతానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతం ఆచరించి లక్ష్మీదేవిని పూర్తి ఆచార వ్యవహారాలతో పూజిస్తారు. వరలక్ష్మీ వ్రతం శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఆచరిస్తారు. మహిళలు ప్రత్యేకంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. తమ మాంగల్యం పదిలంగా ఉండాలి, అష్టయిశ్వర్యాలు దక్కాలని కోరుకుంటూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇలా శుక్రవారం రోజున లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేస్తారు. అలాగే ఆనందం, శాంతి ఉండాలంటూ ఉపవాసం పాటిస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. మహిళలు తమ కుటుంబ జీవితం సంతోషంగా ఉండాలంటూ చేసే ఈ వరలక్ష్మి వ్రతం రోజున ఈ చర్యలను అనుసరించండి. వీటిని చేయడం వలన ఇంట్లో ఎప్పుడూ ఐశ్వర్యం తాండవిస్తుందని నమ్మిక. పంచాంగం ప్రకారం శ్రావణ శుక్రవారం ఆగస్టు 16న తేదీన వస్తోంది. ఈ రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. ఐశ్వర్యానికి దేవత అయిన లక్ష్మీ దేవి పసుపు కొమ్ములను ఇష్టపడుతుందని నమ్ముతారు. అటువంటి పరిస్థితిలో వరలక్ష్మీ వ్రతం రోజున ఉదయం స్నానం చేసి లక్ష్మీ దేవిని పూజించి, లక్ష్మీ దేవి పాదాల వద్ద 11 పసుపు కొమ్ములను సమర్పిస్తారు. కలశం స్థాపించిపూజ నిర్వహిస్తారు. కొంత సమయం తరువాత గవ్వలను ఎర్రటి గుడ్డలో కట్టి, వాటిని అల్మారాలో లేదా భద్రంగా ఉంచండి. ఈ పరిహారాన్ని చేయడం వల్ల సంతోషం, ఐశ్వర్యం, సంపదలు పెరుగుతాయని నమ్ముతారు. ఎవరైనా జీవితంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లయితే వరలక్ష్మీ వ్రతం రోజున లక్ష్మీదేవిని పూజించుకుని ఈ సలహా ఇస్తారు. ఈ సమయంలో, జీవితంలో ఆనందం, శాంతి కోసం ప్రార్థించడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమై ఆర్థికంగా లాభపడే అవకాశాలు ఉన్నాయని నమ్ముతారు. అప్పుల బాధ నుంచి బయటపడేందుకు వరలక్ష్మీ వ్రతం రోజున తీసుకునే చర్యలు మేలు చేస్తాయి. ఈ రోజున లక్ష్మీదేవిని, విష్ణుమూర్తిని నియమ నిష్టలతో పూజించి, లక్ష్మీ దేవికి బియ్యం, బెల్లంతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెడతారు. ఇలా పూజించడం ద్వారా సాధకుడు రుణ విముక్తి పొందుతాడని నమ్ముతారు. వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి లక్ష్మీదేవిని పూజించడం ద్వారా సంతానం, ఐశ్వర్యం కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వాసం. వరలక్ష్మి ఉపవాసం ఉండాలంటే ఉదయాన్నే శుభ సమయంలో ఇంట్లో శ్రీ యంత్రాన్ని ప్రతిష్టించి పూజలో పాల్గొంటారు.వరలక్ష్మి వ్రతం రోజున ముత్తయిదువులకు తాంబూలాలు ఇస్తారు. దీంతో ఆ ఇంట్లో ప్రజల కోరికలన్నీ నెరవేరి సుఖ సంతోషాలు నెలకొంటాయని విశ్వసిస్తారు.

## కర్నూలు జిల్లాలో టీడీపి నేత దారుణ హత్య

### కళ్లల్లో కారం చల్లి హతమార్చిన దుండగులు

కర్నూలు,ఆగస్ట్14: జిల్లాలో తెదేపా నేత దారుణహత్యకు గురయ్యారు. పత్తికొండ మండలం హోసూరులో ఈ ఘటన చోటుచేసుకుంది. తెదేపా నేత వాకిటి శ్రీనివాసులు (45) బుధవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లగా దుండగులు ఆయన కళ్లలో కారం చల్లి దారుణంగా హతమార్చారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, గ్రామస్థులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ జయన్న ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి విచారణ చేపట్టారు. తెదేపా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కూడా మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. హత్య ఘటనకు దారితీసిన పరిస్థితులను డీఎస్పీతో మాట్లాడారు. నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేకు శ్రీనివాసులు ప్రధాన అనుచరుడు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. వైకాపాకు చెందిన వారే హతమార్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీనివాసులు హత్య కేసును త్వరగా ఛేదిస్తామని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ద్వారా కేసును కొలిక్కి తెస్తామన్నారు. శ్రీనివాసులుకు గ్రామంలో ఎవరితో ఎలాంటి గొడవలు లేవని చెప్పారు. హత్య జరిగిన ప్రాంతానికి కిలోమీటర్ దూరంలో బీర్ సీసాలు గుర్తించినట్లు తెలిపారు. తల వెనుక భాగంలో మారణాయుధాలతో బలంగా దాడి చేసి చంపారని డీఎస్పీ వివరించారు.

## జోగి రమేష్ ది అడుగడుగున అధికార దుర్వినయోగం

మచిలీపట్నం,కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు మీడియాతో మాట్లాడారు. అధికారం అడ్డుపెట్టుకొని జోగి రమేష్ కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలు పుట్టాలోనుంచి పాము లు బయటకు వచ్చినట్లు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు పక్షాన నిలబ డదామని 2019 కి ముందు ఊరు రా తిరిగి ఎన్నికల ప్రచారంలో చెప్పిన వైసీపీ నేతలు అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ భూములను స్వాహా చేశారు. విజయవాడ రూరల్ లోని అంబా పురం గ్రామంలో అగ్రిగోల్డ్ కు ఉన్న భూములు ఈడీ అటాచ్మెంట్ లో ఉన్నాయని స్పష్టంగా జీవో నెంబర్ 117 మరియు 113 లో ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ముందుగా ఈడీ అటాచ్మెంట్ లో ఉన్న భూమిని జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్, తమ్ముడు జోగి వెంకటేశ్వర్ల పేర్లు మీద సర్వే నంబర్ 88 లోని 2160 చ. గ.ప్రజలకు భూమిని కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 88 నుండి 87లోకి మార్చాలాంటూ జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్ దరఖాస్తు చేసుకొని ఆ రికార్డులు మార్చేసి ఆ భూమిని సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు విక్రయించడం జరిగింది. భూమి విషయంలో అడుగడుగున జోగి రమేష్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని అన్నారు.

# దువ్వాడ ఎపిసోడ్ లో రాజకీయ వ్యూహం



శ్రీకాకుళం, ఆగస్టు 14 శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ రాజకీయ కుటుంబాల్లో దువ్వాడ కుటుంబం ఒకటి. వాస్తవానికి దువ్వాడ శ్రీనివాస్ తండ్రివైపు నుంచి ఎవరికీ రాజకీయ నేపథ్యం లేదంటున్నారు. ఆయన తండ్రి సాధారణ రైల్వే ఉద్యోగి. ఇదే సమయంలో ఆయన అత్తింటి వారు తొలి నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఇక వాణిని వివాహం చేసుకున్నాకే దువ్వాడ రాజకీయాల్లోకి వచ్చారు. జిల్లాలో కీలక నేత అయిన దివంగత కింజరాపు ఎర్రన్నాయుడి కుటుంబానికి తొలి నుంచి ప్రత్యర్థిగా దువ్వాడ మామ సంపతిరావు రాఘవరావు రాజకీయాలు చేస్తూ వచ్చారు.ఎర్రన్నాయుడు ఎమ్మెల్యేగా పోటీ చేసిన తొలి ఎన్నిక తప్పితే ఆ తర్వాత జరిగిన మూడు ఎన్నికల్లోనూ దువ్వాడ మామ సంపతిరావు రాఘవరావే ఆయనకు ప్రత్యర్థి. ఇక దువ్వాడ వాణి సైతం 2004లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఇలా దువ్వాడ కుటుంబం నుంచి ఆయన మామ, భార్య, తప్పితే దువ్వాడ శ్రీనివాసే కింజరాపు కుటుంబానికి రాజకీయ ప్రత్యర్థులుగా పోరాడారు. ఐతే గత ఎన్నికల ముందు టెక్కలి రేసులో దువ్వాడ కుటుంబం నుంచి కాకుండా మరొకరిని పోటీకి దింపాలని వైసీపీ అధిష్టానం భావించిందట? ఇక్కడే అసలు రాజకీయం మొదలై? కుటుంబంలో చిచ్చుకు కారణమైందని చెబుతున్నారు.2019లో శ్రీకాకుళం ఎంపీగా పోటీ చేసి ఓడిన దువ్వాడ శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీగా అవకాశమిచ్చారు ఆ పార్టీ అధినేత జగన్. ఇక 2019లో టెక్కలి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పేరాడ తిలక్‌ను గత ఎన్నికలకు ఎంపీగా పోటీకి నిలిపారు. దీంతో టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని నిలపాలని వైసీపీలో చర్చ జరిగిందని చెబుతున్నారు. ఆ సమయంలో దువ్వాడ ఇన్‌చార్జిగా ఉండటం వల్ల? ఆయన భార్య వాణి పోటీ చేయాలని భావించారట. ఐతే దువ్వాడ మాత్రం అప్పటికే తనకు సన్నిహితంగా ఉంటున్న మాధురిని తెరపైకి తేవాలని ప్రతిపాదించారని అంటున్నారు. దీంతో అప్పటివరకు మాధురి పట్ల కాస్త మెతక వైఖరితో వ్యవహరించిన దువ్వాడ వాణికి అనుమానం మొదలైనట్లు చెబుతున్నారు. తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్న వాణి? భర్త సహకారంతో తన పిల్లలకు ఆ వారసత్వాన్ని అప్పగించాలని భావిస్తే? హఠాత్తుగా వేరే మహిళ తమ కుటుంబంలో చొరబడి ఏకంగా రాజకీయంగా కీలకమవ్వడాన్ని వాణి తట్టుకోలేకపోయారంటున్నారు.దీంతో పార్టీ ప్రతిపాదనకు తన భర్త ఆలోచన తోడైతే? తమ కుటుంబ రాజకీయమే ప్రమాదంలో పడుతుందనే ఆందోళనతో వాణి అప్పటి సీఎం జగన్‌ను కలిసి తానే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, అవకాశం ఇవ్వాలని ప్రతిపాదించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో దువ్వాడ బదులుగా వేరొకరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆలోచనలో ఉన్న జగన్? అప్పటికప్పుడు వాణిని ఇన్‌చార్జిగా నియమిస్తున్నట్లు ప్రకటించారంటున్నారు.అధినేత ఆశీస్సులతో ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన వాణి? ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధమవగా, ఎన్నికల సమయంలో దువ్వాడ వ్యూహాత్మకంగా పావులు కదిపి టికెట్ సాధించుకున్నారంటున్నారు. దీంతో ఇండిపెండెంట్‌గా పోటీకి దిగాలని వాణి సిద్ధపడగా, కుటుంబ కలహాలు బయటపడితే? ఎన్నికల్లో ప్రభావం చూపుతుందనే ఆలోచన చేసిన ఎమ్మెల్సీ దువ్వాడ తన భార్యకు ఆస్తులను రాసిచ్చి బుజ్జగించినట్లు చెబుతున్నారు. భర్త పేరిట ఉన్న ఆస్తులు, కంపెనీలు తన చేతికి రావడంతో ఎన్నికల సమయంలో శాంతించిన వాణి?. ఎన్నికల ప్రచారంలో మాధురి యాక్టివ్ అవ్వడమే కాకుండా? తానే సర్వం అన్నట్లు ఎలక్షనీరింగ్ చేయడంతో వాణి రగిలిపోయినట్లు చెబుతున్నారు. ఇక ఎన్నికల తర్వాత కూడా టెక్కలి కేంద్రంగా దువ్వాడ, ఆయన స్నేహితురాలు రాజకీయాలు చేయాలని భావించడాన్ని భరించలేకపోయిన వాణి? కుమార్తెలతో కలిసి వివాదానికి దిగినట్లు చెబుతున్నారు.ఎన్నికల ముందు ఆస్తులు రాసిచ్చినా?. రాజకీయంగా పిల్లలకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతోనే దువ్వాడ ప్రస్తుతం నివాసం ఉన్న ఇంట్లోకి వెళ్లాలని వాణితోపాటు కుమార్తెలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తాము ఆ ఇంట్లో ఉంటే మాధురి అక్కడికి రాదని? ఆ విధంగా తమ కుటుంబ రాజకీయ మనుగడకు ముప్పు లేకుండా కాపాడుకోవాలని వాణి నిర్ణయించినట్లు సమాచారం. ఇదే సమయంలో తాను భర్తను నేరుగా ఢీకొట్టి? ఇన్నాళ్లు తెరచాటుగా కొనసాగిన వ్యవహారాన్ని బయటకు లాగడం ద్వారా దువ్వాడ, ఆయన స్నేహితురాలిని రాజకీయంగా తొక్కేయడమూ వాణి ఆలోచనేనంటున్నారు. అంతిమంగా దువ్వాడ తమ దారికి వస్తే సరేసరి లేదంటే ఆయనను దోషిగా నిలిపి?. రాజకీయంగా దెబ్బతీయడమే వాణి వ్యూహమంటున్నారు. ఇందుకోసం కుటుంబంలో అందరి సహకారం తీసుకున్నట్లు చెబుతున్నారు. మొత్తానికి జడ్పీటీసీ వాణి రాజకీయ వ్యూహంతోనే మొత్తం ఎపిసోడ్‌ను నడిపిందని అంటున్నారు

# వచ్చేస్తున్నాయ్... కుంకీ ఏనుగులు

తిరుపతి, ఆగస్టు 14 చిత్తూరు జిల్లా శివారులో ఆహారం కోసం వచ్చి ఏనుగులు బలి అవుతున్నాయి. అలాగే కష్టపడి పండించిన పంటలను ఏనుగుల నుంచి రక్షించేందుకు రైతులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇది ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎప్పుడు వినిపిస్తున్న మాట. ఈ సమస్యలకు పరిష్కారం చూపేందుకు పవన్ కళ్యాణ్ ముందడుగు వేశారు. కుంకీ ఏనుగులను కర్ణాటక నుంచి తెప్పించారు. కుంకీ ఏనుగులు అనేది శిక్షణ పొందిన ఏనుగులను పిలుస్తారు. మనకు కర్నాటక రాష్ట్రం లో ఎక్కువ కుంకీ ఏనుగులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ప్రస్తుతం రెండు కుంకీ ఏనుగులు ఉన్నాయి. కుప్పం నియోజకవర్గం రామకుప్పం పరిధిలోని నెనియాల అడవిలో వీటిని సంరక్షణ జరుగుతుంది. ఈ కుంకీ ఏనుగుల్లో వినాయక అనేది చిత్తూరు జిల్లాలో అడవిలో బంధించి ఏడాది పాటు శిక్షణ పొందిన ఏనుగు... మరొక్కటి జయంత్ తిరమల నుంచి తెచ్చిన ఏనుగు. 2016 నుంచి ఇవి మన రాష్ట్రంలో ఏ ప్రమాదం జరిగిన.. ఎక్కడైన ఏనుగుల దాడులు జరిగినా... ఏనుగులను ప్రమాదం నుండి కాపాడేందుకు.. జనసంచారం లో నుండి అడవిలోకి మళ్లించడానికి లేదా పెట్టుకునేందుకు ఈ కుంకీలు చేస్తున్నాయి.ఉమ్మడి చిత్తూరు జిల్లా అనగానే వన్యప్రాణుల నెలవు. అభయారణ్యాలు ఎక్కువ ఉన్న ఈ జిల్లాలో ఏనుగులు కూడా ఎక్కువే. చిత్తూరు జిల్లాకు తమిళనాడు, కర్నాటక అడవులు ఉండడంతో అన్ని ప్రాంతాల్లో ఏనుగుల కదలికలు ఉంటాయి. కౌండిన్య ఆభయారణ్యం సుమారు 357 చదరపు కిలోమీటర్ల పరిధిలో 88,550 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఇది గజరాజుల ఆవాసం గా చెప్పొచ్చు. మూడు రాష్ట్రలు కలిగిన కౌండిన్య ఆభయారణ్యం లో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉంది. మూడు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు ఇతర రాష్ట్రాల వైపు ఏనుగులను తరిమేస్తున్నారు. దీని ద్వారా అవి ఎటు వెళ్లాలో తెలియకపోవడంతో ఆహారం కనిపించే పంటల వైపు వస్తున్నాయి. అధికారుల ఏనుగుల గణన ప్రకారం చిత్తూరు జిల్లాలో 110 ఏనుగులు, తమిళనాడు 300 ఏనుగులు, కర్నాటక 400 ఏనుగులు ఉన్నాయని అంచనా కు వచ్చారు. ఇవన్ని తమ రాష్ట్రానికి సంబంధించినవి కావు అనేలా మూడు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు వ్యవహరించే తీరు ఏనుగుల దాడులు... రైతులు ప్రాణాలు... పంటలు నష్టపోయేందుకు ప్రధాన కారణం. వీటి కారణంగా పలు సందర్భాల్లో గొడవలు కూడా జరిగాయి. కర్నాటక రాష్ట్ర అటవీ శాఖ అధికారుల వద్ద ఎయిర్ గన్స్ ఉండడం తో వాటిని వల్ల ఏనుగులు బయపడి మన ఏపీలోని చిత్తూరు జిల్లా వైపు ఎక్కువగా సంచరిస్తుంటాయి.అడవిలో ఉండాల్సిన ఏనుగులు జీన సంచారం ఉన్న ప్రాంతానికి ఎందుకు వేస్తున్నాయి అనేది అసలు సమస్య. చిత్తూరు జిల్లా సరిహద్దు అయిన పలమనేరు, కుప్పం నియోజకవర్గాల పరిధిలోని రామకుప్పం, శాంతిపురం మండలాల్లో ఏనుగుల కదలికలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పంటలు వేసి అవి చేతికి అందే సమయానికి ఏనుగులు వచ్చి నాశనం చేస్తున్నాయి. కొందరు రైతులు ఏనుగుల భారీ నుంచి తమ పంటలను కాపాడుకునేందుకు విద్యుత్ షాక్ పెట్టి వాటి మరణాలకు కారణమవుతున్నారు. అసలు ఏనుగులు ఎప్పుడు గుంపుగా ఉండేందుకు ఇష్టపడుతాయి. ఎక్కడ తిరిగినా అవి కలిసి తిరుగుతాయి. ఇందులోని ఓ మగ ఏనుగు ముందుండి మందను నడిపిస్తుంది. అడవిలో నీటి సమస్య, అవి తినే ఆహారం లేకపోవడం, చెట్టు నరికేసి వాటి పరిసరాల్లో నిర్మాణాలు చేపట్టడం చేస్తుంటారు. వీటి కారణంగా అడవిలో ఉండాల్సిన ఏనుగులు పంటల పై పడుతున్నాయి. పంటలు పైకి వస్తే వాటిని మళ్లించేందుకు రైతులు, అటవీ శాఖ అధికారులు పలు ప్రయత్నాలు చేస్తుంటారు. ఇలాంటి గుంపు నుంచి విడిపోయిన ఒంటరి ఏనుగే ప్రమాదాలకు కారణం. అవి గుంపు నుంచి బయటకు వస్తే ఎలా వెళ్లాలి... ఎక్కడ వెళ్లాలో తెలియక.. రైతులు పెట్టే శబ్దాలకు అవి భయపడి ప్రజలు పైకి దాడులు చేస్తాయి. పలమనేరు ప్రాంతంలో 4610 హెక్టార్ల అడవి ఉండగా అందులో 3426 హెక్టార్ల మేర ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. సహజంగా అడవిలో లభించే ఆహారం కంటే బయట పంటైన చెరుకు, అరటి, వరి, మామిడి తదితర పంటలు పై ఆసక్తితో అటవి ప్రాంతం నుంచి బయటకు వస్తున్నట్లు అధికారులు అంచనా వేశారు. దీని ద్వారా వందల హెక్టార్ల పంట నష్టం... 22 మందికి పైగా రైతులు... 8 వరకు ఏనుగులు చనిపోయినట్లు తెలుస్తుంది.పలమనేరు ను ఇప్పటికే ఏనుగుల హబ్ గా 2016లో ప్రకటించింది. మాజీ మంత్రి, పలమనేరు ప్రస్తుత ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గతంలో పలమనేరు నుంచి 10 కిలో మీటర్లు దూరం లో ఉన్న అటవీ శాఖ భూమిలో గజరామమం అని ఏర్పాటు చేసి అభివృద్ధి చేసారు. గత ఐదు సంవత్సరాలుగా ఆ ప్రాంతాన్ని ఎవరు పట్టించుకోలేదు.

# జనసేన, బీజేపీలకు 40 శాతం పదవులు

విజయవాడ, ఆగస్టు 14 ,ఏపీలో నామినేటెడ్ పోస్టుల పందేరానికి సీఎం చంద్రబాబు తెరతీశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తికావడంతో ముందుగా కొన్ని ముఖ్యమైన నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించారట సీఎం చంద్రబాబు. పార్టీ వర్గాల నుంచి రోజురోజుకు ఒత్తిడి పెరుగుతుండటం వల్ల ఒకటి రెండు రోజుల్లోనే తొలి విడత జాబితా విడుదల చేసే అవకాశం ఉందంటున్నారు. రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్లు, ఆలయాల ట్రస్టు బోర్డులకు పాలకవర్గాలను నియమించాల్సి వుంది. ఎన్నికల ముందు పొత్తుల్లో భాగంగా సీట్లు కోల్పోయిన నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తామని టీడీపీ అధినేత చంద్రబాబుతోపాటు పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గతంలో హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ అమలు చేయడంలో భాగంగా కసరత్తు ప్రారంభించారు. జనసేన, బీజేపీలకు 40 శాతం పదవులను కేటాయించాలని భావిస్తున్న చంద్రబాబు.. ఆయా పార్టీలకు ఏయే కార్పొరేషన్లు కేటాయిస్తారనే విషయంపైనే సస్పెన్స్ కొనసాగిస్తున్నారు.ఎన్నికల్లో జనసేన, బీజేపీలకు కలిపి 31 సీట్లు వదులుకున్న టీడీపీ? ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనుకున్న నేతలకు నామినేటెడ్ పోస్టులు ఆఫర్ ఇచ్చింది. వీరిలో కొందరు ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తుండగా, కొందరికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారు చంద్రబాబు. ముఖ్యంగా మాజీ మంత్రులు దేవినేని ఉమా, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్‌వీఎన్ వర్మ, కొమ్మాలపాటి శ్రీధర్, రామరాజు, ప్రభాకర్ చౌదరి, గండి బాబ్జీ వంటి వారు నామినేటెడ్ రేసులో ముందున్నారని అంటున్నారు. ఐతే దేవినేని ఉమా, ఆలపాటి రాజా వంటి వారిని ఎమ్మెల్సీలుగా చేయాలని ప్రతిపాదన ఉందంటున్నారు. దీంతో తొలి విడతలో ఎవరెవరికి పోస్టులు వస్తాయనేది పార్టీలో చర్చనీయాంశంగా మారింది.నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో సీఎం చంద్రబాబు కొన్ని శాస్త్రీయ అధ్యయనాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఫ్రంట్‌లైన్‌లో పోరాడిన నేతలకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇందుకోసం ఐదురకాల నివేదికలు తెప్పించుకుంటున్నట్లు చెబుతున్నారు. పార్టీకి వ్యూహకర్తగా పనిచేసిన రాబిన్‌శర్మకు చెందిన షోటైమ్ కన్సల్టెన్సీ రిపోర్టుతోపాటు పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ నివేదికను చంద్రబాబు పరిశీలిస్తున్నారట. పార్టీ కోసం ఎవరెవరు కష్టపడి పని చేసిందీ రాబిన్‌శర్మ టీం రిపోర్టు చేస్తే?. పార్టీ కార్యక్రమాలకు ఎవరు హాజరయ్యే వారు.. ఎవరు ఎగ్గొట్టే వారు?. గత ప్రభుత్వంపై పోరాటం చేసే విషయంలో ఎవరు ఎలా ప్రవర్తించే వారన్నది పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ నివేదిస్తుందంటున్నారు.ఇక చంద్రబాబు సొంతంగా తయారు చేసిన నివేదిక, ఐవీఆర్ఎస్ ద్వారా కార్యకర్తల అభిప్రాయాలను సేకరించడం ద్వారా ఫైనల్ అయిన పేర్లతోపాటు జిల్లా టీడీపీ అధ్యక్షుల నివేదికను క్రోడీకరించి తుది నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో వీలైనంత తొందరగా ఈ నివేదికలు సిద్ధం చేసి పదవులను భర్తీ చేస్తారంటున్నారు. వాస్తవానికి చంద్రబాబు సీఎంగా ఉండగా నామినేటెడ్ పోస్టుల విషయంలో ఎప్పుడూ ఇంత త్వరగా నిర్ణయం తీసుకోలేదు. చంద్రబాబు గత ప్రభుత్వంలో అయితే రెండేళ్ల సమయం తీసుకున్నారు. ఈ కారణంగానే కార్యకర్తలు, నేతలు విసిగిపోయారని? 2019 ఎన్నికల్లో ఓటమికి ఇదీ ఓ కారణమనే చర్చ జరుగుతోంది.

## మళ్లీ తెరపైకి అగ్రిగోల్డ్ స్కామ్...

విజయవాడ, ఆగస్టు 14, సీఐడీ జప్తులో ఉన్న అగ్రిగోల్డ్ సంస్థ భూములను కబ్జా చేశారన్న ఆరోపణలతో ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్ ను ఏసీబీ అధికారులు ఈ రోజు అరెస్ట్ చేశారు. దీంతో అగ్రిగోల్డ్ వ్యవహారం మరోసారి ఏపీలో హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో అగ్రిగోల్డ్ స్కామ్ ఏంటి? ఆ సంస్థ భూములను ప్రభుత్వం ఎందుకు జప్తు చేసింది? అన్న వివరాలపై జోరుగా చర్చ జరుగుతోంది.అగ్రిగోల్డ్ సంస్థ 1995 ఏర్పాటైంది. అవ్వా వెంకటరామారావు ఆ సంస్థకు ఛైర్మన్. కలెక్టివ్ ఇన్వెస్ట్మెంట్ స్కీం అంటూ ఆశచూపి ప్రజల నుంచి భారీగా డిపాజిట్లను సేకరించింది ఈ సంస్థ. విజయవాడ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించిన ఈ సంస్థ తెలంగాణ ప్రాంతంతో పాటు దేశంలోని మరో ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని ప్రజల నుంచి సైతం భారీగా డిపాజిట్లు సేకరించింది. ఇందు కోసం భారీగా కమిషన్లు ఇస్తామని ఆశచూపి పెద్ద ఏజెంట్ల నెట్వర్క్ ను ఏర్పాటు చేసింది.తెలిసిన వారు ఏజెంట్లుగా ఉండడంతో నమ్మిన 32 లక్షల మంది ప్రజలు డిపాజిట్లు చేశారు. వీరి నుంచి వేల కోట్ల రూపాయలను డిపాజిట్ల పేరుతో సేకరించింది అగ్రిగోల్డ్. ఇందులో ఏపీలోనే 19.5 లక్షల మంది డిపాజిట్లు కట్టారని లెక్కలు చెబుతున్నాయి. సంస్థ ఇచ్చే బిల్డప్ నమ్మి కొద్దిపాటి మొత్తం నుంచి కోట్ల కొద్దీ రూపాయలను డిపాజిట్లు చేసిన వారు సైతం ఉన్నారు. కొంత మంది అయితే.. తాము జీవితకాలంలో సంపాధించిన మొత్తం డబ్బును కూడా అగ్రిగోల్డ్ లోనే డిపాజిట్ చేసుకున్నారు.అయితే.. 2014 సమయంలో అగ్రిగోల్డ్ అసలు కథ బయటపడింది. చెప్పిన గడువు పూర్తయిన తర్వాత కూడా డిపాజిట్లను చెల్లించకపోవడం, వడ్డీలు అందించలేకపోవడం, చెక్కులు కూడా బౌన్స్ అవుతుండడంతో డిపాజిట్ దారుల్లో టెన్షన్ మొదలైంది. ఈ క్రమంలో ఏజెంట్లు, డిపాజిట్ దారులు సమావేశమయ్యారు. తాము మోసపోయామని గుర్తించిన కొందరు డిపాజిటర్లు 2014 డిసెంబర్లో పోలీసులను ఆశ్రయించారు. 2015 ప్రారంభమయ్యే నాటికి లక్షలాది మంది డిపాజిటర్లు రోడ్డెక్కారు. తమకు న్యాయం చేయాలని ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో అగ్రిగోల్డ్ చైర్మన్ అవ్వా వెంకటరామారావుపై పోలీసులు కేసు నమోదు చేశారు.జరగాల్సిందంతా జరిగిపోయాక.. సెబీ, ఆర్బీఐ పర్మిషన్ లేకుండానే అగ్రిగోల్డ్ ఈ వ్యవహారాన్నంతా నడిపినట్లు పోలీసులు తేల్చారు. ఈ క్రమంలో కేసును సీఐడీకి ట్రాన్స్ఫర్ చేశారు. సీఐడీ 2016 సెప్టెంబర్లో సంస్థ చైర్మన్ అవ్వా వెంకటరామారావు, ఎండీ అవ్వా శేషు నారాయణరావును అరెస్ట్ చేసింది. ప్రభుత్వం చెప్పిన వివరాల ప్రకారం.. అగ్రిగోల్డ్ సంస్థ 30 లక్షలకు పైగా డిపాజిట్ దారుల నుంచి సేకరించిన సొమ్ముతో దాదాపు ఏడు రాష్ట్రాల్లో 16 వేల ఎకరాల భూములను కొనుగోలు చేసింది. ఇంకా.. ఆ సంస్థకు పలు బ్యాంకుల్లో మొత్తం రూ.500 కోట్ల డిపాజిట్లు ఉన్నాయి.విచారణ చేపట్టిన సీఐడీ అగ్రిగోల్డ్ ఆస్తులను అటాచ్ చేసింది. అనంతరం ఆ ఆస్తులను వేలం వేయాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో సీఐడీ 2016 డిసెంబరు 27న ఆ ఆస్తులకు వేలం నిర్వహించింది. అయితే.. ఎవరూ ఆ భూములను కొనడానికి ముందుకురాలేదు. ఆ సమయంలో జరిగిన పెద్ద నోట్ల రద్దు ఇందుకు కారణమన్న చర్చ జరిగింది. అనంతరం అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను టేకోవర్ చేయడానికి జీఎస్సెల్ గ్రూప్ ఆసక్తి చూపింది. ఈ మేరకు కోర్టులో రూ. 10 కోట్లను సైతం సంస్థ డిపాజిట్ చేసింది. ఏమైందో తెలియదు కానీ.. అగ్రిగోల్డ్ ఆస్తులను టేకవర్ చేసేందుకు సంస్థ వెనకడుగు వేసింది. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటామని జీఎస్సెల్ గ్రూపు కోర్టుకు సమాచారం ఇచ్చింది.ఇదిలా ఉంటే..ఈ స్కామ్ గురించి సమగ్ర విషయాలు తెసిన వ్యక్తిగా పేరున్న అగ్రిగోల్డ్ డైరెక్టర్ అవ్వా ఉదయభాస్కరరావు గుండెపోటుతో చనిపోయారు. అగ్రిగోల్డ్ వైఎస్ చైర్మన్ సదాశివ వరప్రసాద్ 2019లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించారు.

దశలో డబ్బులు చెల్లించిన వైసీపీ సర్కార్:2019 ఎన్నికల సమయంలో అగ్రిగోల్డ్ వివాదం ప్రధానాంశంగా మారింది. తాము అధికారంలోకి వస్తే అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లు తిరిగి చెల్లిస్తామని వైసీపీ అధినేత జగన్ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వ హయాంలో రెండు దశల్లో రూ.929.75 కోట్లను చెల్లించారు. రూ.10వేలు లోపు డబ్బులు డిపాజిట్ చేసిన వారికి ఫస్ట్ ఫేజ్ లో, రూ.20 వేల లోపు డిపాజిట్ చేసిన వారికి సెకండ్ ఫేజ్ లో డబ్బులు చెల్లించింది ప్రభుత్వం. మొత్తం 10.37లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు ఆ డబ్బు అందిందని నాటి జగన్ సర్కార్ వెల్లడించింది. మిగిలిన వారికి కూడా చెల్లించేందుకు తాము ప్రయత్నించామని.. కానీ న్యాయపరమైన, సాంకేతికరమైన చిక్కుల కారణంగానే పూర్తి చేయలేకపోయామని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనా పదేళ్లైనా అగ్రిగోల్డ్ బాధితులకు ఇంకా న్యాయం దక్కలేదు

## జోగి రమేష్ పాత్ర పై విచారణ జరుగుతుంది

### ఎసిబి అడిషనల్ ఎస్పీ సౌమ్యలత

విజయవాడ,అగ్రిగోల్డ్ భూముల విషయంలో అవకతవకలు జరిగాయి. అగ్రిగోల్డ్ భూముల సర్వే నెంబర్ ను కూడా మార్చారు. ఎసిబి అధికారుల విచారణ లో అవకతవకలు నిజమని తేలాయని ఎసిబి అడిషనల్ ఎస్పీ సౌమ్యలత అన్నారు. సిఐడి అధికారుల నివేదిక ను కూడా తెప్పిస్తున్నాం. అగ్రిగోల్డ్ ఆస్తులు సిఐడీ అటాచ్ మెంట్ లో ఉన్నాయి. మా విచారణ లో పిసీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశాం. ప్రభుత్వ అధికారులు ఈ కేసులో దోషులుగా ఉన్నారు.అందుకే మా విచారణ వేరుగా సాగిస్తున్నాం. సిఐడీ, ఎసిబి అధికారుల విచారణ నివేదికలు ఉన్నతాధికారులు కు వివరిస్తాం. మా దర్యాప్తు లో ఐదుగురు పేర్లు ఉన్నాయి... విచారణ లో మరికొన్ని పేర్లు ఉండొచ్చని అన్నారు. జోగి రమేష్ పాత్ర పై విచారణ జరుగుతుంది.. నిర్ధారణ అయితే కేసు నమోదు చేస్తాం. 87 సర్వే లో ఎలాంటి సబ్ డివిజన్ లు జరగలేదు. అవ్వా శేష నారాయణ ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించాం. అక్రమ రిజిస్ట్రేషన్ లు జరిగాయని తేలాకే కేసు నమోదు చేశాం. 88 సర్వే లో స్థలం కొని, 87 సర్వే లో ఉందని మార్పు చేసుకున్నారు.

## విశాఖలో నటుడు విక్రమ్ సందడి

విశాఖపట్నం,విశాఖలో సినీ నటుడు విక్రమ్ సంద డి చేశారు. తంగలాన్ ప్రమోషన్లో భాగంగా హీరోయిన్ మాళవిక మో హనన్, నిర్మాత జ్ఞానవేల్ రాజాతో మీడియా సమావేశం నిర్వహించా రు. హీరో విక్రమ్ తంగలాన్ తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమ య్యారు. ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ పాన్ ఇండియా సిని మాని పా. రంజిత్ తెరకెక్కించారు.

## బనగానపల్లె ఆంధ్రజ్యోతి విలేకరి పి. వెంకటేశ్వర్లు యాదవ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిర రెడ్డి



శ్రీ ప్రస్తానం బనగానపల్లె 14 ఆగష్టు 2024నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణం, పెండేకంటినగర్ కాలనీలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పి. వెంకటేశ్వర్లు యాదవ్ కుమార్తె వివాహ ముహూర్త వేడుకకు హాజరై పెళ్లికుమార్తెను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిర రెడ్డి .

# పూడ్చిన గంటకే గండి.

**గండిలో కొట్టుకుపోయిన మట్టి సంచులు.**



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని అప్పనపల్లి 19వ బ్లాకు తెలుగంగ మైనర్ కాలువకు పడిన గండిని ఆ శాఖ అధికారులు మట్టి సంచులతో పూడ్చారు. అనంతరం ఆ కాలువకు సాగునీరు విడుదల చేశారు. అయితే గంటలోపే మట్టి సంచులు అన్ని కొట్టుకుపోయి తిరిగి గండి పడింది. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఈ నెల ఒకటవ తేదీన 5000 క్యూసెక్కుల నీటిని తెలుగంగ కాలువకు విడుదల చేశారు. అదే రోజు రాత్రికి ఉప ప్రధాన కాలువలకు, మైనర్ కాలువలకు నీటి ప్రవాహం అధికమయింది. ఆ ఉధృతికి తాళలేక శ్రీరంగాపురం వద్ద 17వ బ్లాకు, అప్పనపల్లి వద్ద 19వ బ్లాకు మైనర్ కాలువలకు గండ్లు పడ్డాయి. 10 రోజులు దాటినప్పటికీ అధికారులు ఆ గండ్లను పూడ్చలేదు ఇటు వర్షాలు కురవక, ఆటు తెలుగంగ కాలువ నీరు అందక సాగు చేసిన పంటలు ఎండుతున్నాయని రైతులు లబోదిబోమంటున్నారు. ఆ సమస్యపై పది రోజులైనా పూడ్చని గండ్లు అందని సాగునీరు అన్న కథనంపై పత్రికలలో ప్రచురితమైంది. రెండు రోజులకు స్పందించిన అధికారులు అప్పనపల్లి వద్ద ఉన్న గండిని మట్టి సంచులతో పూడ్చి ఆ కాలువకు నీటిని విడుదల చేశారు. అధికారులు అటు వెళ్లిన గంటలోపే తిరిగి మట్టి సంచులు పడిపోయి గండి ఏర్పడింది. ఈ విషయంపై ఆయకట్టు రైతులు మాట్లాడుతూ శాశ్వత మరమ్మత్తు పనులు చేయకుండా నాణ్యత లేకుండా తూతూ మంత్రంగా పనులు చేయించడంతోనే గండి సమస్య మొదటి కొచ్చిందని ఆయకట్టు రైతులు తెలుగంగ అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా తెలుగంగ ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత మరమ్మత్తు పనులు చేయాలని కోరారు.

## ఇష్టానుసారం డిగ్రీ ప్రవేశాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్....






శ్రీ ప్రస్థానం: పాణ్యం ఇంచార్జి : ప్రభుత్వ డిగ్రీ ప్రవేశాలను ఇష్టానుసారం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితి తలెత్తిందని పలువురు విద్యార్థి సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు, పాణ్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థులు ఆందోళన చేశారు, పాణ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన కొందరు స్థానిక విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరెందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నా రన్నారు, పాణ్యం కు చెందిన 27 మంది విద్యార్థులకు బనగానపల్లి,డోన్,నంద్యాలడిగ్రీ కళాశాలలో సీట్లను కేటాయించారు అన్నారు,సొంత గ్రామంలోని డిగ్రీ కళాశాలలో కాకుండా దూర ప్రాంతాలలో సీట్లను కేటాయించడంతో బాలికలు విద్యకు దూరమవుతున్నారని, ఎస్ఎఫ్ఐ నాయకుడు ప్రతాప్ ఆవేదన వ్యక్తం చేశారు, అధికారులు స్పందించి పాణ్యం విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు,

# 40 గ్రామాలకు అందని త్రాగునీరు.

**పనిచేయని ఎస్ఎస్ ట్యాంక్.**







నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని హరినగరం వద్ద ఎస్ఎస్ ట్యాంకు పనిచేయక ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాలలో 40 గ్రామాలకు త్రాగునీటి సరఫరా నిలిచిపోయింది. గండ్లేరు జలాశయంలో నీరు నిండుగా ఉన్నప్పటికీ అక్కడి నుంచి ఎస్ఎస్ ట్యాంకు కు నీటి సరఫరా కాకపోవడంతో సమస్య తలెత్తింది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం హరినగరం వద్ద ఎస్ ఎస్ ట్యాంకును నిర్మించారు. అలాగే హరినగరం సమీపాన నల్లమల అటవీ ప్రాంతంలో గండ్లేరు జలాశయం నుంచి విద్యుత్ మోటార్ల ద్వారా నీటిని ఎస్ ఎస్ ట్యాంకు సరఫరా చేసేవారు. అక్కడ శుద్ధి చేసిన అనంతరం 40 గ్రామాలకు త్రాగునీరును అందించేవారు. గండ్లేరు జలాశయంలో నీటి సామర్థ్యం తగ్గినప్పటికీ సమస్య తలెత్తకుండా నీటి సరఫరా చేసేవారు. ప్రస్తుతం జలాశయం నీటితో నిండుకుండలా కళకళలాడుతోంది అయినప్పటికీ నీటి సరఫరా చేసే విద్యుత్ మోటర్లు మిన్నకుండిపోయాయి. అక్కడ నుంచి నీరు రాకపోవడంతో ఎస్ ఎస్ ట్యాంకు వద్ద శుద్ధి పనులు నిలిచి త్రాగునీరు అందడం లేదు. 15 రోజులుగా ఈ సమస్య ఉన్నప్పటికీ అధికారులు ఉలుకు, పలుకు లేకుండా ఉన్నారు. ఈ సమస్యపై ఎస్ఎస్ ట్యాంకు ఏ ఈ రమేష్ బాబును వివరణ కోరగా జలాశయంలో నీరు అధికంగా ఉండి అలల తాకిడి ఉందన్నారు. అలల తాకిడిలో విద్యుత్ మోటార్లను ఆడిస్తే దెబ్బతింటాయని అన్నారు. ఇరిగేషన్ అధికారులు ఒకటి రెండు రోజుల్లో అలలు తాకిడి లేకుండా జలాశయంలో గేజును ఫిక్స్ చేస్తారని అప్పుడు నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడండి

**హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాల ఫోటోలను వెబ్సైట్ లో అప్లోడ్ చేయండి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్**

కర్నూలు, ఆగస్టు 14:- హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో నిర్వహించనున్న కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లకు తెలిపారు.బుధవారం విజయవాడ సిఎస్ కార్యాలయం నుండి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం మీద అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు ప్రతి గ్రామంలో, మండలంలో, డివిజన్ స్థాయిలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. సదరు కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్ లకు సూచించారు.. ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయడంతో పాటు, సోషల్ మీడియా లో కూడా పోస్ట్ చేయాలన్నారు. అదే విధంగా సంబంధిత కార్యక్రమాల ఫోటోలను నివేదిక రూపంలో తయారు చేసి సెక్రటేరియట్, టూరిజం శాఖ వారికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వాయర్ లలో ఫిషర్ మెన్ తో జెండాలు పట్టుకొని ఉన్న ఫోటోలను కూడా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం కూడా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను ఈ నెల 15 వ తేది వరకు వాడవాడలా విజవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో నిర్వహించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాలను ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో పాటు ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటి పైన ఎగురవేసిన జెండాల ఫోటోలను కూడా ఆన్లైన్ లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న అని పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీ లలో దేశ భక్తికి సంబంధించిన పోటీలు నిర్వహించాలని గెలుపొందిన వారికి ఆగస్టు 15 వ తేది బహుమతులు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు..

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల ఆగస్టు 14:-ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల, నియోజకవర్గ, డివిజనల్ కేంద్రాలలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులను సమన్వయం చేసుకొని ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత ఫోటోలను హర్ ఘర్ త్రిరంగ వెబ్ సైట్లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని పర్యాటక అధికారిని ఆదేశించారు. ర్యాలీలో జాతీయ జెండాను మోస్తున్న ప్రజల ఫోటోలను అప్లోడ్ చేసేలా డిజిటల్ సహాయకులకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలలు, విద్యాసంస్థల్లో దేశభక్తి గీతాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిఇఓ ను కలెక్టర్ ఆదేశించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను అభినందిస్తూ స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు. రిజర్వాయర్లు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో జెండాలు మోస్తు తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని ఫిషరీస్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేయాలని ఈ సందర్భంగా ప్రజలను కలెక్టర్ విజ్ఞప్తి చేశారు×అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ పతాకను ఎగురవేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా చర్యలు తీసుకో వాలని చెప్పారు. అదే విధంగా ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొం దించేందుకు, జాతీయ జెండా ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేసి వారిలో చైతన్యాన్ని కలిగించేందుకు ఊరూ వాడా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహిం చుటలో జిల్లా కలెక్టర్లు కీలక భూమిక పోషించాలని సిఎస్ ఆదేశించారు.

# వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి. ఐద్వా, వ్యాకాస, కెవిపిఎస్,

నందికొట్కూరు :=నందికొట్కూర్, పట్టణంలోని మున్సిపల్ స్థలం వివాదంపై వాస్తవాలు తెలుసుకొని కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడాలని ఐద్వా, వ్యాకాస, కెవిపిఎస్ నాయకురాలు అన్నారు, బుధవారం స్థానిక భరత్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యాకాస రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఈశ్వరమ్మ, కెవిపిఎస్ జిల్లా నాయకురాలు ఆర్.జయ రాణి, ఐద్వా మండల నాయకురాలు మద్దమ్మ మాట్లాడుతూ, టిడిపి నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి ఒకప్పుడు భూకబ్జాదారులను చెడ బట్టారు అని నేడు టిడిపి వర్గం మారితేనే భూకబ్జా కోరులు ముద్దయ్యారా అని వారు ప్రశ్నించారు, వాస్తవంగా పాండురంగ స్వామి దేవాలయం సమీపంలో ఉన్నటువంటి మున్సిపాలిటీ స్థలంలో పేద కార్మికులు మున్సిపాలిటీకి పనులు చెల్లించి కరెంటు మీటర్లు బిగించుకొని చిన్న చిన్న బంకులు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తుంటే చూస్తూ సహించలేని మున్సిపల్ ప్రజాప్రతినిధులు కోట్లు విలువ చేసే స్థలం కొట్టేయడం ఎంతవరకు సమజ్జసం కమ్యూనిస్టులను విమర్శించే అర్హత లేదని వారు అన్నారు, నిత్యం కార్మికుల పేదల సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులపై అవాకులు చేవాకులు మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తాం పాండురంగ స్వామిదేవాలయం సంబంధించి అభివృద్ధికి సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు లేదు కానీ విలువైన స్థలంపై నాయకులు రాజకీయం చేస్తున్నారని వారు అన్నారు,

# ముగిసిన శిక్షణా తరగతులు.





దొర్నిపాడు, ఆగస్టు:14, శ్రీ ప్రస్థానం న్యూస్:- స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీఓ.శ్రీనివాసులు అధ్యక్షన సర్పంచ్ లకు పంచాయితీ కార్యదర్శిలకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణా తరగతులు బుదవారంతో ముగిశాయి.. ఈ శిక్షణా కార్య క్రమానికి డీ ఎల్ పి. ఓ.రాంబాబు,పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారీ, వర్మి కంపోస్ట్ తయారీ విధానం తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు..గ్రామాలు అభివృద్ధి బాటలో నడిపించేలా పంచాయతీ కార్యదర్శులు తమ వంతు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీ ఆర్ పి, బాలంజ నేయులు,పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, లు పాల్గొన్నారు..

## ఆగష్టు 19న నవంబర్ నెల శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల ఆన్లైన్ కోటా విడుదలు



తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన నవంబరు నెల కోటాను ఆగష్టు 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆగష్టు 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు ఆగష్టు 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను, అదేవిధంగా నవంబరు 9న శ్రీవారి ఆలయంలో నిర్వహించనున్న పుష్పయాగం సేవ టికెట్లను ఆగష్టు 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.ఆగష్టు 22న వర్చువల్ సేవల కోటా విడుదల వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన నవంబరు నెల కోటాను ఆగష్టు 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఆగష్టు 23న అంగప్రదక్షిణం టోకెన్లు?. నవంబరు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను ఆగష్టు 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా? శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన నవంబరు నెల ఆన్ లైన్ కోటాను ఆగష్టు 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది.వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా? వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా నవంబరు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆగష్టు 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఆగష్టు 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల నవంబరు నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఆగష్టు 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల? తిరుమల, తిరుపతిలలో నవంబరు నెల గదుల కోటాను ఆగష్టు 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.ఆగష్టు 27న శ్రీవారి సేవ కోటా విడుదల ఆగష్టు 27న తిరుమల ? తిరుపతి శ్రీవారి సేవ కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. నిని https://ttdevasthanams.ap.gov.inవెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757